డెంగీని తరిమేద్దాం..!

అశ్వారావుపేట రూరల్: ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యాధికారులు, సిబ్బంది

అశ్వారావుపేట రూరల్, మే 16: డెంగీ వ్యాధి రాకుండా చూసుకోవడం.. ప్రజల చేతుల్లోనే ఉందని మండలంలోని వినాయకపురం, గుమ్మడవల్లి పీహెచ్‌నీల వైద్యులు రాందాస్, మధులిక చెప్పారు. జాతీయ డెంగీ నివారణ దినోత్సవం సందర్భంగా వారిఆధ్వర్యంలో వినాయకపురం, గుమ్మడవల్లి గ్రామాల్లో గురువారం ర్యాలీలు జరిగాయి. డెంగీ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఒక రకం దోమల కారణంగా డెంగీ వ్యాధి వ్యాప్తిస్తుందని చెప్పారు. అందుకే, దోమలు పుట్టకుండా చూసుకుంటే ఎలాంటి సమస్యా ఉండదన్నారు. నీరు నిల్వ లేకుండా చూసుకుంటే, ఇల్లు-పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే దోమల బెడద ఉండదని, డెంగీ వ్యాధి రాదని వివరించారు. 'పరిశుభ్రత పాటిద్దాం.. డెంగీని తరిమేద్దాం.. రండి' అంటూ, ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రతి శుక్ర, మంగళవారాల్లో డ్రైడే నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది అజ్మీరా వెంకటేశ్వర రావు, రాజు, జయశ్రీ, విజయారెడ్డి, శ్రీను, శారద, దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.

పుట్టకుండా చూసుకుందాం..

టేకులపల్లి, మే 16: ''డెంగీ, మలేరియా, టైఫాయిడ్.. ఇలా రకరకాల జ్వరాలకు కారణమవుతున్నది అతి చిన్న కీటకమైన దోమ. ఇంత చిన్న కీటకం.. చెట్టంత మనిషిని కూడా మంచాన పడేస్తుంది, ప్రాణాలు తీస్తుంది. అందుకే, ఈ కీటకం కనిపించకుండా, కనిపించిన వెంటనే చంపేస్తే.. మనుషులు క్షేమంగా ఉంటారు''.. అని, సులానగర్ పీహెచ్‌సీ డాక్టర్ కందుల దినేష్ అన్నారు. జాతీయ డెంగీ నివారణ దినోత్సవం సందర్భంగా పీహెచ్‌సీ, ఐసీడీఎస్ సిబ్బంది కలిసి గురువరం టేకులపల్లిలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రజలనుద్దేశించి డాక్టర్ దినేష్ మాట్లాడుతూ.. దోమల కారణంగానే డెంగీ వ్యాధి వస్తుందని చెప్పారు. దోమలు పెరగకుండా చూసుకుంటే ఈ వ్యాధి రాదని అన్నారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా

టేకులపల్లి: అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

పార్వతి, ఇల్లెందు సబ్ యూనిట్ ఆఫీసర్ హరికృష్ణ, వైద్య సిబ్బంది పోరండ్ల శ్రీనివాస్, నాగుబండి వెంకటేశ్వర్లు, గుజ్జ విజయ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు అనురాధ, సక్కుబాయి తదితరులు పాల్గొన్నారు.

అందరం కదులుదాం.. దోమలను సంహరిద్దాం

ఇల్లెందు రూరల్, మే 16: ''అందరం కదులుదాం.. పరిశుభ్రత పాటిద్దాం.. దోమలను సంహరిద్దాం..'' అని, ప్రజలకు మండలంలోని కొమరారం పీహెచ్‌సీ డాక్టర్ లోహిత పిలుపునిచ్చారు. డెంగీ నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం కొమరారం గ్రామంలో సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు. గ్రామస్తులతో ఆమె మాట్లాడుతూ.. సాధారణంగా వర్షాకాలంలో నీరు నిల్వ ఉంటుందని, చెత్తాచెదారం పేరుకుపోతుందని చెప్పారు. వీటి కారణంగా దోమలు పెరుగుతాయని చెప్పారు. నిల్వ నీటిని, చెత్తాచెదారాన్ని ఎప్పటికప్పుడు తొలగిస్తే దోమల సమస్య ఉండదని చెప్పారు.

చండ్రుగొండ, మే 16: స్థానిక పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కనకం తనూజ ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వ ఆసుపత్రి నుంచి ప్రధాన సెంటర్ వరకు ప్రదర్శన జరిగింది. డెంగీ నివారణపై గ్రామస్తులకు డాక్టర్ తనూజ అవగాహన కల్పించారు. వైద్య సిబ్బంది శోభారాణి, లక్ష్మి, ఇమామ్, పద్మ, శ్రీను, రమణమ్మ, పుల్లమ్మ, శ్రీదేవి, శాంతి, రాధ, ఆశా వర్కర్లు

భద్రాచలం : పట్టణంలో ర్యాలీగా వెళ్తున్న వైద్యారోగ్యశాఖాధికారులు,సిబ్బంది, ఆశలు

సీతమ్మ, లక్ష్మి, ప్రవల్లిక, చిన్న లక్ష్మి, అరుణ, రుక్మిణి, కుమారి, రాంబాయి పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

భద్రాచలం, మే 16: జాతీయ డెంగీ నిర్మూలన దినోత్సవం సందర్భంగా జిల్లాలోని పట్టణాలు, మండలాల్లో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ర్యాలీలు నిర్వహించారు. నర్సాపురం పీహెచ్‌సీ పరిధిలోని ఏడు సబ్ సెంటర్ల సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. హెచ్‌ఈఓ కృష్ణయ్య, డీపీఎంఓ ముత్యాలరావు, హెచ్‌వీ సద్గుణవాణి, ఏఎన్‌ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

కరకగూడెంలో..

కరకగూడెం : ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

చండ్రుగొండ: ర్యాలీ నిర్వహిస్తున్న డాక్టర్ కనకం తనూజ

కరకగూడెం, మే 16: వారానికి ఒకరోజు డ్రై డే పాటించి డెంగీని అరికడదామని కరకగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి కారం మధు అన్నారు. పీహెచ్‌సీ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీని ఆయన ప్రారంభించారు.

డెంగీ అవగాహన ర్యాలీ

చర్ల, మే 16: సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, చర్ల(కొయ్యూరు)ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో డెంగీ నివారణపై అవగాహన ర్యాలీలు నిర్వహించారు. పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ దివ్యనయన , డీపీఎంవో చింతా వెంకట సత్యనారాయణ, పీహెచ్‌ఎన్‌వో పద్మావతి, హెచ్‌ఈవో బాబూరావు, సిబ్బంది పాల్గొన్నారు.

చర్ల : ర్యాలీలో పాల్గొన్న వైద్య ఆరోగ్య సిబ్బంది

సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలి

బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి

సారపాక, మే 16: నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియపై నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ సన్నాహక సమావేశం శుక్రవారం మణుగూరులో నిర్వహిస్తున్నామని, ఈ సమావేశాన్ని జయప్రదం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి గురువారం పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఆధ్వర్యంలో జరిగే సమావేశానికి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్‌రెడ్డి హాజరవుతున్నారని, ఈ సమావేశానికి ప్రజాప్రతినిధులు, నాయకులు, అనుబంధ సంఘాల బాధ్యులు పెద్దసంఖ్యలో తరలిరావాలని కోరారు.

రామయ్యకు నిత్య కల్యాణం

భద్రాచలం, మే 16: భద్రాచలం సీతారామచంద్రస్వామివారి దేవస్థానంలో గురువారం సీతారాములకు నిత్య కల్యాణం నేత్రపర్వంగా నిర్వహించారు. అర్చకులు తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్య హోమాలు, నిత్య బలిహరణం, తదితర నిత్య పూజలు జరిపారు. అనంతరం స్వామివారి నిత్య కల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకొచ్చి సంప్రదాయబద్ధంగా కల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు స్వామివారి ప్రసాదాలు, శేష వస్త్రాలను అందజేశారు.

విద్యార్థులకు సన్మానం

అశ్వాపురం, మే 16: ఎస్ఎస్‌సీ, సీబీఎస్‌సీలో ఉత్తీర్ణత సాధించిన 10 మంది విద్యార్థులను లయన్స్‌క్లబ్ ఆఫ్ మణుగూరు ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని కాల్వబజార్‌లో షిరిడీ సాయిబాబా ఆలయంలో శాలువాలతో సత్కరించారు. క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ పిల్లారిశెట్టి హరిబాబు మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదివి మంచి భవిష్యత్ నిర్మించుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సత్యప్రకాష్, క్లబ్ జోనల్ ప్రెసిడెంట్ తారా ప్రసాద్, క్లబ్ ప్రెసిడెంట్ గాజుల పూర్ణచందర్‌రావు, కార్యదర్శి మీరా హుస్సేన్, కోశాధికారి అడబాల నాగేశ్వరరావు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు పురస్కారాలు

చర్ల, మే 16: 2023-2024 విద్యా సంవత్సరంలో ఇంటర్, పదోతరగతిలో అత్యధిక మార్కులు సాధించిన 52 మంది విద్యార్థులకు ఎస్‌కేఎస్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నగదు పురస్కారాలతో పాటు మెమొంటోలు అందజేశారు. ట్రస్ట్ వ్యవస్థాపకుడు షేక్ షాజహాన్ అధ్యక్షతన బుధవారం జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ కోదండరామయ్య, రైతు సర్పించ్ హరిరావు, మాజీ సర్పంచ్ కాపుల కృష్ణార్జునరావు, రాహుల్ విసాజ్జాన్ విద్యాలయం ప్రధానోపాధ్యాయుడు వర్మ, గురుదేవ్ విద్యాలయం ప్రధానోపాధ్యాయుడు హెచ్‌జివి ప్రసాద్, నీలి నందు మాట్లాడారు. ప్రతిభ కలిగిన విద్యార్థులను గుర్తించి ప్రోత్సహిస్తున్న ట్రస్ట్ సేవలను అభినందించారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

మణుగూరు టౌన్, మే 16: మణుగూరు ఏరియాలోని ఎస్సీ, ఎస్టీ సింగరేణి ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంతోటి నాగేశ్వరరావు గురువారం మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్ రమేశ్‌ను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేంజ్ ఆఫ్ క్వార్టర్, బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ తదితర పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. పొన్నగంటి అంకుష్, జమ్మిడి మల్లేష్, శనిగరపు కుమారస్వామి, కాజీపేట కృష్ణ, నాగరాజు, ప్రమోద్, అశోక్, శ్రీనివాస్, సారథి బాబు, జనార్దన్ పాల్గొన్నారు.

ఇంటర్‌లో ప్రవేశానికి 25న కౌన్సిలింగ్

దమ్మపేట, మే 16: ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశానికి ఈ నెల 25న కిన్నెరసానిలోని గిరిజన బాలుర కళాశాలలో కౌన్సిలింగ్ ఉంటుందని దమ్మపేట గిరిజన గురుకుల బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జానునాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంవత్సరం పదోతరగతి ఉత్తీర్ణులైన రెగ్యులర్ విద్యార్థులు ఎంపీసీ, బైపీసీ, సీఈసీ గ్రూపుల్లో చేరవచ్చని పేర్కొన్నారు. కౌన్సిలింగ్‌కు హాజరయ్యే విద్యార్థులు టీసీ, మార్క్స్ మెమో, కండక్ట్, స్టడీ, క్యాస్ట్, లేటెస్ట్ ఇన్‌కమ్, ఆధార్ తదితర ధ్రువ పత్రాలతో హాజరుకావాలని వివరించారు. మరిన్ని వివరాలకు ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ హరిసింగ్‌ను 79891 36014 నంబర్‌లో, గోవర్ధన్‌ను 98669 83320 నంబర్‌లో సంప్రదించవచ్చని సూచించారు.

రైతులకు రూ.500 బోనస్ ఇవ్వాలి

తహసీల్దార్ రాఘవరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న జడ్పీటీసీ పోశం నర్సింహారావు, నాయకులు

మణుగూరు టౌన్, మే 16: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీల్లో భాగంగా పంటకు రూ.500 బోనస్ ఇస్తామన్న హామీని వెంటనే నెరవేర్చాలని గురువారం తహసీల్దార్ రాఘవరెడ్డికి జడ్పీటీసీ పోశం నర్సింహారావు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రూ.500 బోనస్ ఇవ్వకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో వృద్ధురాలి మృతి

దుమ్ముగూడెం, మే 16: విద్యుత్ షాక్‌తో వృద్ధురాలు మృతిచెందిన ఘటన దుమ్ముగూడెం మండలంలో గురువారం చోటుచేసుకుంది. మండలంలోని లచ్చిగూడెం గ్రామంలో గురువారం సాయంత్రం వర్షం కురుస్తోంది. ఆ సమయంలో అదే గ్రామానికి చెందిన కే.వెంకటమ్మ (51) మేకలు ఒక్కసారిగా బయటకు వెళ్లాయి. వాటిని మళ్లించేందు ఈమె కూడా వాటి వెంట బయటకు వెళ్లింది. వర్షంలో ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలోంచి వెళ్తున్న క్రమంలో ఆమెకు విద్యుత్ ప్రసరించి షాక్ తగిలింది. దీంతో ఆమెకు అక్కడికక్కడే కుప్పకూలింది. కుటుంబ సభ్యులు గమనించి ఆమెను భద్రాచలం ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆమె మృతిచెందింది.

సైకో దాడిలో గాయపడిన తల్లి మృతి

రామవరం, మే 16: చుంచుపల్లి మండలం రుద్రంపూర్‌కు చెందిన ఓ వ్యక్తి గంజాయి మత్తుకు బానిసగా మారాడు. సైకోలా తయారయ్యాడు. ఈ నెల 10న తన కుమార్తెపై, తల్లిదండ్రులపై దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన తల్లి లోద్ తులరి రాంబాయి(60) ఆస్పత్రిలో బుధవారం మృతి చెందింది. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.

ఉద్యమకారుడి మృతికి సంతాపం

కొత్తగూడెం అర్బన్, మే 16: ప్రత్యేక తెలంగాణ-1969 ఉద్యమకారుడు కొలిశెట్టి రాందాస్ మృతిపట్ల ఉద్యమకారులు సంతాపం తెలిపారు. స్థానిక బస్టాండ్ సెంటర్‌లోని అమరవీరుల స్థూపం వద్ద రాందాస్ చిత్రపటానికి గురువారం పూలమాల వేసి నివాళి అర్పించారు. కేజీఎస్ మాధ్యూస్, తాండ్ర కృష్ణార్జున, కూచన కృష్ణారావు, రాంచందర్, కందుకూరి బ్రహ్మయ్య, నాగేశ్వరరావు, లక్ష్మీనారాయణ, జానీపాషా, కందుకూరి మదనయ్య, దేవసాని నాగయ్య, అబ్బా రాజయ్య, గౌస్ పాషా పాల్గొన్నారు.

పీఆర్‌సీ కమిషన్ చైర్మన్‌కు వినతిపత్రం

వినతిపత్రం ఇస్తున్న మోకాళ్ళ శ్రీనివాసరావు

టేకులపల్లి, మే 16: రాష్ట్ర రెండవ పీఆర్‌సీ కమిషన్ చైర్మన్ ఎన్.శివశంకర్‌ను టీఎస్ ఏటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మోకాళ్ళ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నాయకులు గురువారం హైదరాబాద్‌లో కలిశారు. ఏజన్సీ ప్రాంతాల్లోని ఉపాధ్యాయులు, ఉద్యోగుల హెచ్ఆర్ఏ, ఏహెచ్ఆర్ఏ, ఎస్‌సీఏ పెంపు తదితరాంశాలపై చర్చించారు. వినతిపత్రం ఇచ్చారు. ప్రధాన కార్యదర్శి కుంజ కృష్ణ, జిల్లా అధ్యక్షుడు పాయం ఆనందరావు, నాయకుడు ఊకె కృష్ణ పాల్గొన్నారు.

కేటీపీఎస్‌లో దొంగలు పడ్డారు..!

పాల్వంచ, మే 16: ఔను.. కేటీపీఎస్‌లో దొంగలు పడ్డారు..! ఎస్‌పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ అప్పాజీ తెలిపిన వివరాలు.. దమ్మపేట సెంటర్‌లోని సాయిరాం ఐరన్ పాత ఇనుప షాపుకు చెందిన కొందరు వ్యక్తులు, కేటీపీఎస్ యాష్ ప్లాంట్‌కు చెందిన రూ.రెండులక్షల విలువైన ఐరన్ పైపులను కోసి ట్రాక్టర్‌లో తరలిస్తున్నారు. దీనిని ఎస్‌పీఎఫ్ సిబ్బంది గమనించారు. ఆ ట్రాక్టర్‌ను చాకచక్యంగా పట్టుకున్నారు. దానిని సీజ్ చేసి, ఆర్ఐ కరుణాకర్ ఆధ్వర్యంలో పాల్వంచ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కేసును పట్టణ ఎస్సై బాణాల రాముద్యాప్తు చేస్తున్నారు.

ఐటీఐల్లో ప్రవేశాలకు దరఖాస్తులు

సారపాక, మే 16: 2024-25 విద్యా సంవత్సరానికి ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐ కళాశాలల్లో ప్రవేశాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కృష్ణసాగర్ ఐటీఐ ప్రిన్సిపాల్ లక్ష్మణ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అభ్యర్థులు iti.telangana.gov.in వెబ్‌సైట్‌లో ధృవీకరణ పత్రాలు అప్‌లోడ్ చేసుకోవాలని, 10వ తరగతి ఉత్తీర్ణత పొంది 1.8.2024 నాటికి 14 ఏళ్లు నిండిన వారు, ఈ నెల 16 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

ఇల్లెందు రూరల్, మే 16: ఇల్లెందు మండలంలోని ఖమ్మం రోడ్ సుభాష్ నగర్ ఏరియాలోగల గౌతమబుద్ధ ఐటీఐ కళాశాలలో ప్రవేశానికి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కరస్పాండెంట్ డాక్టర్ డి.కిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 10 వరకు గడువు ఉందని పేర్కొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

jobs Apply Now!

★ప్రముఖ కంపెనీ BERAR FINANCE లో Recovery Agents మణుగూరు, కొత్తగూడెం బ్రాంచీలలో పనిచేయుటకు కావలెను. అర్హత : డిగ్రీ, అనుభవం : 2 వీలర్ రంగంలో Recovery/ Collection చేసిన అనుభవం కలవానికి ప్రాధాన్యత ఇవ్వబడును. ఆసక్తి గలవారు సంప్రదించగలరు. సెల్ :8010904737 (Whatsapp)

KMM

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించ కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616

వసతి గృహాలన్నీ సౌకర్యవంతంగా ఉండాలి

ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్

పాల్వంచ రూరల్, మే 16: గిరిజన సంక్షేమ శాఖ వసతి గృహాలన్నీ విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉండేలా చూడాలని అధికారులను ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ ఆదేశించారు. మండలంలోని కిన్నెరసాని బాలుర ఆశ్రమ పాఠశాలను గురువారం ఆకస్మికంగా సందర్శించారు. అవసరమైన మరమ్మతులను ఈ నెల 20వ తేదీ నాటికి చేయించాలన్నారు. డార్మిటరీని, మరుగుదొడ్లను నిత్యం పరిశుభ్రంగా ఉంచాలని చెప్పారు. గదుల్లోని కిటికీలకు మెష్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి నాలుగు మంచాలకు ఒక ఫ్యాన్ తప్ప

వసతి గృహాన్ని పరిశీలిస్తున్న పీవో ప్రతీక్‌జైన్

నిసరిగా ఉండాలన్నారు. పాఠశాలల పున:ప్రారంభం నాటికి సకల సదుపాయాలతో ఇంటి వాతావరణం తలపించేలా తీర్చిదిద్దాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. లేనట్లయితే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ట్రైబల్ వెల్ఫేర్ డీడీ మణెమ్మ, హెచ్ఎం చందూ తదితరులు పాల్గొన్నారు.

కోచింగ్ క్యాంప్ ప్రారంభం

కిన్నెరసాని క్రీడాపాఠశాలలో గేమ్స్ అండ్ కోచింగ్ క్యాంపును ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ గురువారం ప్రారంభించారు. క్రీడల అధికారి గోపాల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

అవన్నీ బూటకపు ఎన్‌కౌంటర్లే..

- విప్లవాన్ని అణచివేయడంలో భాగమే ఆపరేషన్ 'కగార్' ..
- కలకలం రేపుతున్న మావోయిస్టు నేత ఆజాద్ పేరుతో విడుదలైన లేఖ

కొత్తగూడెం క్రైం, మే 16 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేయిస్తున్నవన్నీ బూటకపు ఎన్‌కౌంటర్లేనని, వాటినే ఎన్‌కౌంటర్లుగా చిత్రీకరిస్తున్నాయని మావోయిస్టు పార్టీ భద్రాద్రి కొత్తగూడెం-అల్లూరి సీతారామరాజు(బీకే-ఏఎస్ఆర్) డివిజన్ కార్యదర్శి ఆజాద్ పేరుతో గురువారం విడుదలైన లేఖలో ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ఆపరేషన్ 'కగార్' విప్లవ ప్రతిఘాతుక సూరజ్ కుండ్ వ్యూహాత్మక దాడిలో భాగమమేనని, ఇందులో భాగంగానే గ్రామాలపై దాడులు, మహిళలపై అత్యాచారాలు చేస్తూ మావోయిస్టు పేరుతో ప్రజలను దొరకబట్టి చంపడం, బూటకపు ఎన్‌కౌంటర్లను నిజమైన ఎన్‌కౌంటర్లుగా చిత్రీకరించడం వంటి చర్యలకు పాల్పడుతున్నాయని పేర్కొన్నారు. మూడున్నర నెలల కాలంలో భద్రతా బలగాలు 103 మందిని పొట్టనబెట్టుకున్నాయని, వారిలో 60 మంది ఆదివాసీ మహిళలు, పిల్లలు, వృద్ధులు ఉన్నట్లు పేర్కొన్నారు. 2024 సంవత్సరం చివరి నాటికల్లా మావోయిస్టు పార్టీని మట్టుబెడతామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా కొన్ని నెలల క్రితమే ప్రతినబూనారని పేర్కొన్నారు.

బీజేపీ ప్రభుత్వం తొమ్మిదేళ్లుగా దేశాన్ని శాసిస్తూ.. కోర్టులు, జైళ్లు, సెబీ వంటి సంస్థలు, ఉపా వంటి చట్టాలను తీసుకొచ్చి హక్కుల కోసం ఉద్యమించే ప్రజలను, విప్లవోద్యమ పోరాటాలను అణచివేస్తున్నాయని లేఖలో పేర్కొన్నారు. ఏడాది కాలంగా ఛత్తీస్‌గఢ్ అడవులు, ఆదివాసీ గ్రామాలపై డ్రోన్ల ద్వారా బాంబు దాడులు చేస్తూ.. అమాయకులపై ప్రభుత్వాలు చేస్తున్న అధర్మ యుద్ధం ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురి చేస్తున్నాయని తెలిపారు. అమాయక ఆదివాసీలపై మావోయిస్టులు అనే ముద్ర వేసి వారిని బూటకపు ఎన్‌కౌంటర్ల పేరుతో హతమారుస్తున్నారని ఆరోపించారు.

శాస్త్రీయ ఆలోచనలతోనే సమాజాభివృద్ధి

పాల్వంచ, మే 16: స్త్రీయ ఆలోచనా విధాంతోనే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని మూఢ నమ్మకాల నిర్మూలన సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు బైరి నరేష్ అన్నారు. బహుజన ఐక్య వేదిక ఆధ్వర్యంలో పాల్వంచలోని కుమ్రంభీం హాల్‌లో గురువారం చైతన్య సదస్సు జరిగింది. ఆయన మాట్లాడుతూ.. మూఢ నమ్మకాలతో ప్రజలు మోసపోతున్నారని అన్నారు. ప్రజలు శాస్త్రీయంగా ఆలోచిస్తే వారి జీవన గమనంలో అనేక సానుకూల మార్పులు వస్తాయని చెప్పారు. వేదిక బాధ్యులు బరిగడ దేవదానం, నబీసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో వచ్చారు.. ప్రాణాలు కాపాడారు

డ్రైవర్‌ను బయటకు తీస్తున్న రెస్క్యూ సిబ్బంది

రామవరం, మే 16: సింగరేణి రెస్క్యూ సిబ్బంది సకాలంలో స్పందించడంతో ఓ నిండు ప్రాణం నిలబడింది. పాల్వంచ నవభారత్ కంపెనీ వద్ద గురువారం రెండు లారీలు ఎదురెదురుగా ఢీ కొన్నాయి. ఒక లారీ డ్రైవర్ క్యాబిన్‌లో ఇరుక్కుపోయి ఆర్తనాలు చేయసాగాడు. పోలీసులు ఇచ్చిన సమాచారంతో సింగరేణి కొత్తగూడెం ఏరియా రెస్క్యూ మేనేజర్ అనంతరామయ్య, సిబ్బంది వెంటనే ప్రమాద స్థలానికి చేరుకున్నారు. హైడ్రాలిక్ యంత్రాలు, అధునాతనమైన కటింగ్ బ్లేడ్ల సాయంతో సుమారు మూడు గంటలపాటు శ్రమించి లారీ క్యాబిన్‌ను కట్ చేశారు. డ్రైవర్‌ను బయటకు తీశారు. ప్రథమ చికిత్స అందించిన తర్వాత ప్రధాన ఆస్పత్రికి తరలించారు. ఈ ఆపరేషన్‌లో బ్రిగేడియర్ మెంబర్లు జోసఫ్ కిషోర్, హీరాలాల్, సాయి సందీప్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. వీరికి ఆ డ్రైవర్ కుటుంబీకులు, స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

సారపాక, మే 16: సారపాక 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో పలు ఏరియాల్లో శుక్రవారం ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు ట్రీ కటింగ్ నేపథ్యంలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ట్రాన్స్‌కో ఏఈ గుర్రం ఉపేందర్ గురువారం తెలిపారు. భాస్కర్‌నగర్, విజయనగర్‌కాలనీ, రాజీవ్‌నగర్ కాలనీ, సాయిరాం స్కూల్ ఏరియాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని వినియోగదారులు సహకరించాలని కోరారు.

రజకుడిపై దాడికి ఖండన

అశ్వారావుపేట టౌన్, మే 16: అశ్వారావుపేటకు చెందిన రజకుడు కొండపల్లి లక్ష్మయ్యపై దాడిని రజక సంఘం జిల్లా అధ్యక్షులు ముదిగొండ రాంబాబు ఖండించారు. ఆయన గురువారం ఇక్కడ సంఘం సమావేశంలో మాట్లాడారు. దాడి చేసిన వారిపై పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరారు. నాయకులు బుచ్చిబాబు, తలుపుల నాగేశ్వరావు, గాడిచర్ల శ్రీను, రామ్‌సాయి, ఆదినారాయణ, అప్పన్న, సత్యనారాయణ, టేకి నాటు తదితరులు పాల్గొన్నారు.

సాంఘిక బహిష్కరణ చట్ట విరుద్ధం

గ్రామస్తులకు కౌన్సిలింగ్ ఇస్తున్న పోలీసులు, రెవెన్యూ అధికారులు

అశ్వారావుపేట, మే 16: సాంఘిక బహిష్కరణ చట్ట విరుద్ధమని, వీటిని సహించేది లేదని సీఐ జితేందర్ రెడ్డి స్పష్టం చేశారు. ఏ ఒక్కరినీ బహిష్కరించే హక్కు వేరొకరికి ఉండదని అన్నారు. మండలంలోని వడ్డెరంగాపురం గ్రామస్తులతో గిర్దావర్ పద్మావతితో కలిసి గురువారం సమావేశమయ్యారు. బొడ్రాయి నిర్మాణానికి చందాలు ఇవ్వలేదన్న నెపంతో కుల బహిష్కరణ చేసినట్లు పోలీసులకు కొందరు ఫిర